# సుగ్రీవవిజయము

ఉ	శ్రీవిభుఁగొల్చి శంకరు భజించి చతుర్ముఖునెంచి భార్గవీ[1]
	గ్రావసుతాసరస్వతులఁ బ్రార్థనసేసి గణేశ పాదపూ
	జావిధి సల్పి దేశికుల సంస్తవ[2] నంబొనరించి కావ్య వి
	ద్యా[3] విమల [4]న్నుతించి కవితాజడులన్నిరసించి వేడుకన్.[5]

వ.	అని కవీశ్వరుఁడు కృతీశ్వరుండగు [6]కందుకూరిజనార్దనస్వామి
	నేమని [7]కొనియాడుచున్నాఁడు.

త్రిపుట.[8]

లలితగాత్రుఁడు శుభచరిత్రుఁడు దళితశత్రుఁడు సుజనమిత్రుఁడు
నలిననేత్రుఁడు కందుకూరి జనార్దనుండు.
ఇందిరార్యుఁడు సాధువ[9]ర్యుఁడు పృథులశౌర్యుఁడు మేరు
ధైర్యుఁడు నందితార్యుఁడు కందుకూరిజనార్దనుండు.
ధృతివిశాలుఁడు గానలోలుఁడు దివిజపాలుఁడు ధర్మశీలుఁడు
[10]నతదయాళుఁడు కందుకూరి జనార్దనుండు[11]

---

1. వారిధి. 2.గ.మొప్పఁగఁజేసి. 3.గ.ఘ విధులన్. 4జ.ఝ గణించి. 5 చ కావ్యసద్భావుల నాదిసత్కవులఁ బ్రార్థనజేసి నుతించివేడుకన్ 6.క.ఆశ్రితజనపోషకుండైన 7 ఖ.ఘ.జ.ఝ కీర్తింపుచున్నాఁడు 8 చ.ఆహిరిరాగం 9 గ.చర్యుడు 10 ఛ.నుతి 11 చ.జ.ఝ లలో నీ చరణము రెండవదిగా నున్నది.

వ. అని మఱియు[1] నద్దేవతాసార్వభౌమునకు[2] షష్ఠ్యంతంబులు సెప్పిన విధం బెటువలెను.[3]

అర్ధచంద్రికలు[4]

చదువులు దెచ్చిన జలచరపతికిన్
కుధరము మోచిన కూర్మంబునకున్
మేదిని దాల్చిన యాదిమ కిటికిన్
కనకకశిపుఁ దునిమిన నరహరికిన్
బలినణఁచిన మాయలవడుగునకున్
మనుజేశులఁ గొట్టిన రామునకున్
[5]రావణుఁ [6]జంపిన రఘువర్యునకున్
[7]భానుజుఁ [8]గూల్చిన బలభద్రునకున్[9]
దనుజసతులఁ దగిలిన బుద్ధునకున్
ఖలు నణఁపంగల కల్క్యాకృతికిన్
సర్వము దానగు[10] జన్నప్పునికిన్.

వ. అంకితముగా నా యొనర్పంబూనిన సుగ్రీవవిజయంబను యక్షగానంబునకుం గథాక్రమం బెట్టిదనిన.[11]

1.క.ఖ.గ.ఘ.చ.ఛ.జ.సన్నుతించి 2 చఛ.ఝ.యా దేవునకు 3 సెప్పెనట యెటువలెను. (అన్నిటియందును) 4 చ.సౌరాష్ట్రరాగం 5 క.గ. సేతువుగట్టిన సీతాపతికిన్ 6 జ.గూల్చిన 7 జ.భావజు 8 గ.గొల్చిన 9 దీనిపిదప, గ. గోవులఁగాచిన గోపాలునకున్ 10 క.గ.చ.చక్రాస్త్రునకున్ 11 ఖ.జ.క్రమంబెటువలె నుండెను.



సీ. శ్రీరామచంద్రుండు సీతామహాదేవిఁ
గాననంబున వెదకంగ వచ్చి
పంపాసరోవర ప్రాంత్యభూములయందు
సౌమిత్రియునుఁదాను సంచరింప
నా వేళ సుగ్రీవుఁ [1]దధికసంభ్రమముతో
ఋష్యమూకమున వర్తించుచుండి
చూచి యా ఘనుల తేజోవి[2] శేషములకు
వెఱఁగంది మంత్రికోవిదు[3]నకనియె
వీరు [4]మనలను వధియింప వేషమొంది
వాలి పంపున వచ్చిన[5] వారు గాను
నాకుఁ గాన్పించుచున్నది గాకయున్నఁ
దాపసుల కేల శరచాప[6]ధారణంబు.

వ. అని పలికి యచ్చోట నిలువంజాలక[7] భయపడుచున్న సుగ్రీవునితో[8] హనుమంతుం డేమనుచున్నాఁడు.

త్రిపుట.

కపికులోత్తమ నాకుఁజూడఁగఁగపట వేషము గానరాదిది
విపులపుణ్యులఁ బాపమతులని వెఱవనేలా.

1. చ.ఛ. దఖిలమంత్రులుఁదాను 2 ఘ.విలాసములకు 3 ఖ.ఛ కోవిదుల 4 క.ఖ.మనమును, గ.ఘ.చ.ఛ. మనముల 5 ఘ.వారివలెను 6 గ.ఘ.ఛ. ధారణములు 7 గ.చ.జ. నిలువశాకరింపక, ఛ.నిలువ సైరింపలేక 8 క.సుగ్రీవునిం జూచి.

(2) ఏల యిచటికి వచ్చిరో వీరెవ్వరో యీ రూపవంతులు
చాల [1]పరిశోధించి చూతము జడియవలదు.[2]

(3) [3]రాజవంశ్యులు రాజతేజులు రాజపురుషులు రాజవీర్యులు
రాజసంబుననిటకునేమిట రాఁగతంబో.

(4) ఈ మనోహరరూపవైఖరులిట్టి తేజముఁ గలుగువారికి
భూమినెటువలె దుష్టగుణములు వొడమునయ్యా.

(5) ఏను నచటికిఁ బోయి వారల పూనికంతయుఁ దెలిసివచ్చెద
భానునందన వెఱవనేటికిఁ బంపు నన్ను.

(6) [4]నేర్పునను జని వారి రాకయు నియతవృత్తియు నిజముఁ
గల్లయు నేర్పరించెద [5]నుండుమిచ్చట నినతనూజా.

1 ఘ.చ.జ.ఝ. పరమరిసించిచూడక 2 క.యందు రెండు మూఁడు చరణములకు మాఱుగా,

కపటమూర్తుల ఖలుల నప్పుడె గనగవచ్చును వీరలందును
కపటమించుకయైనఁ గానము కలఁగ నేలా.

3 ఖ.ఘ.చ.జ.ఝ. లందు రెండు చరణములు మాత్రమే గలవు. గ.యందైదవదియుఁ గలదు. 4 గ.ఘ.ఛ.ల యందు కడపటిదిగ,

పోఁడిమిగ నే వారితోడను పూసగ్రుచ్చినరీతిఁబలికియు
వేడుకలరఁగఁ దెలిసివచ్చెదనూరకుండు.

ఝలో.

హత్తివీరులు చూడ సజ్జనవృత్తి నరసి యూరకె
తత్తరింతురే యరసిచూడక తపనతనయా.

5 క. వెఱవకుండుము.



వ. [1]అని పలికిన నీవు పోయి వారల వృత్తాంతంబంతయుఁదెలిసి రమ్మని హనుమంతుని బంపి సుగ్రీవుండు దా నచ్చోట నుండవెఱచి మలయాద్రికిఁ బోయెనట. హనుమంతుండు రామలక్ష్మణుల సన్నిధికి వచ్చి దండప్రణామంబులు[2]సేసి యేమనుచున్నాఁడు.

త్రిపుట.

అయ్య మీరలు రాజసుతులో యతులో తెలియఁగరాదు సం
దియమయ్యె మునివేషములు నృపచిహ్నములు గలుగన్
ఏల నిచటికి వచ్చితిరి మీరెవ్వరెప్పుడునెచట నుందురు
చాల మిముఁగనుఁగొన్న[3]మాకాశ్చర్యమయ్యెన్.
వెంట నెవ్వరులేక యీ మునివేషములతో నడవిలోపల
నొంటిఁదిరుగఁగ నేమి కార్యంబొదవె మీకున్[4]

1 ఝ. అనిన సుగ్రీవుండు హనుమంతుని వాక్యంబులు విని అయినను 2 ఝ. లాచరించి ముకుళితకరకమలుండై యేమనుచున్నాఁడు 3 క. ఖ. ఘ. జ. ఝ. మదికాశ్చర్య 4 క.ఖ. అనిపలికిన హనుమంతునిజూచి లక్ష్మణునితో శ్రీరామచంద్రుండేమనుచున్నాఁడు.

జంపె. వీనినమ్మఁగవచ్చు విశ్వాసపరుఁడౌట
వీని నమ్మగవచ్చు విశ్వంబులోను.
పుట్టు బ్రహ్మచారి భుజబలోన్నతశాలి
ఘనవజ్రపంజరము కంటె లక్ష్మణుఁడా
మంచివాఁడగు వీఁడు మర్మజ్ఞుఁ డితఁడౌను
మన జానకిని దెలియ మతి యుత్తముండు.

వ. అనిన శ్రీరామచంద్రునితో హనుమంతుండేమనుచున్నాఁడు.

ద్విపద. అని పల్కి వినయమొప్పారంగ నున్న
హనుమంతుఁ జూచి యిట్లనియె లక్ష్మణుఁడు.
వనచరవీర యిక్ష్వాకువంశమున
జనియించి లోకప్రశస్తుఁడైనట్టి
దశరథేశ్వరుఁడు మా తండ్రి యీ విమల
[1]యశుఁడు రాముఁడు లక్ష్మణాహ్వయుఁడేను
దండ్రి యానతిమీఁదఁ దాపస[2]వృత్తి
దండకాటవిలోన [3]ధరణిజ మేము
సంచరింపఁగ రామజనపాలు దేవి
సంచితచారిత్ర యగు సీతనెతు
కొనిపోయె దుష్ట[4]మార్గుండు రావణుఁడు
మనమున నెంచక [5]మము డాగురించి.

---

త్రిపుట. (?) నా రూపుగన్నపుడె నా తల్లిదండ్రివని
నీ పాదపద్మములు నే చేరి కొలుతున్.
నీవె నా గురుఁడవని నీవె నా దైవమని
నీ విపుడు నన్నేలు నిన్నెపుడు గొలుతున్.

అని పలుకు హనుమంతునితో లక్ష్మణుఁడేమనుచున్నాఁడు.

1 ఝ. యశుఁడు రాముడు లక్ష్మణాఖ్యుండనేను 2 గ.క్రియల 3.ఝ.దావుగా మేము 4 గ.వర్తనుఁడు, ఝ. కొనిపోయె మమ్ముఁ గైకొనక రావణుండు 5 క. ఖ. గ. మము మోసగించి, ఘ.ఛ.మనమున వెఱువక మమ్ము మొరంగి ఝ. మొనయంగలేక మమ్మును గనుమొరఁగి చ. మనమున నేవగింపగమమ్ము మొరఁగి.



వాని [1]పోఁబడి ఘోరవనభూములందుఁ
బూనికఁ [2]దెలియంగఁ బూని యేతెంచి
కమనీయగుణపుష్పకబరి యా శబరి
సుమహితాత్ముఁడటంచు సుగ్రీవుఁజెప్ప
దానిచేనతని వృత్తాంతమంతయును
వీనులకింపుగా విని యా కపీంద్రు
[3]నాదరంబున [4]నేలి యతని చిత్తంబు
[5]ఖేదమంతయు మాన్పఁ గృప వుట్టి యిటకు
వచ్చినవార [6]మెవ్వఁడవు మా మదికి
[7]వచ్చియున్నవి నీ ప్రవర్తనల్గొన్ని
దెలియఁజెప్పుమటన్న దినకరవంశ
[8]జలధీందునకుఁ గపిచంద్రుఁ డిట్లనియె[9]

జంపె.[10]
ఇనవంశతిలక నేనినతనూభవు[11] మంత్రి
ననిలజుఁడు నా పేరు హనుమంతుఁడండ్రు.
కపులకెల్లనురాజు కార్యఖడ్గములకు[12]
నిపుణుండు సుగ్రీవుఁడపరిమితబలుఁడు
మేలు పొందఁగ నతని మీకు బంటుగఁజేయ
నలినాప్తకులవ[13]ర్య నా చేతనౌను.

---

1 ఘ.ఝ. వెంబడి 2 ఘ.తెలియగఁ బోవనేతెంచి, ఝ. తెలియక 3ఘ. నాదరంబుగ నతని చిత్తంబులోని 4 జ.జేరి 5 ఖ. ఘోర 6 క.ఘ.ఛ. మెవ్వఁడవీవు 7 క. ఖ. ఘ. ఛ. వచ్చియున్నది నీ ప్రవర్తనగొంత, ఝ వచ్చితిమని చెప్పి వనచరుఁడవిటకు వచ్చితి నీ పేరు వర్తనముగొంత 8 జలధిచంద్రునకు, అని యన్ని ప్రతులలో నున్నది 9 ఝ. చంద్రుండుపలికె 10 చ. భైరవి 11 ఘ. జుని 12 ఖ. ఛ. లను, చ లందు 13 క.ఛ. తిలక.

వ. [1]అనిన రాఘవేశ్వరుని చిత్తంబెఱింగి లక్ష్మణుఁడు హనుమంతునితో నేమనుచున్నాఁడు.

జంపె[2]

శ్రీరామచంద్రుఁ డాశ్రితరక్షకుఁడు మేరు
ధీరుండు శూరుండు దివ్యాస్త్రవిదుఁడు
ఈ మహామహుసేవ యేప్రొద్దుఁగావింతు
నేమఱక [3]బంటనై యేను గపివర్య
పూనికొని రఘురామభూపతికి సాధింప
రాని కార్యములేదు త్రైలోక్యమునను
[4]ఐన రాజులు నొంటి నరుగ ధర్మముగాదు
కాన రాముఁడు మిమ్ముఁ గైకొనఁగఁదలఁచెన్.

వ. అని పలికి నీవు పోయి గొబ్బునఁ గార్యంబు సమకూర్పుమని పంపిన హనుమంతుండు శ్రీరామలక్ష్మణులకు మ్రొక్కి వీడ్కొనిన పిమ్మట నెటువలెను.[5]

ద్విపద. అనిలనందనుఁడేగి యర్కతనూజుఁ
గని మ్రొక్కి పలికె నో కపికులాధీశ
ఆరూఢి [6]నీకు ననాయాసమునను
శ్రీరాముఁడనెడి నిక్షేపంబు దొరకె

1 క. అని పలికిన రామభద్రు 2 చ.కల్యాణి 3 చ.వర్తింతు నేను 4 ఈ పాఠము ఘ. యందుమాత్రమే గలదు 5 క.ఖ.గ.ఘ.ఝ. మ్రొక్కి చనునప్పుడెటువలెనుండెను 6 క. నీకనాయాసంబుకతన.



నింక నీయక్కఱలెల్లను దీఱె
గొంకక రఘురాముఁ గొల్వుమేతెంచి[1]
౦ యనిన సుగ్రీవుండు హనుమంతుతో[2]డ
ననియె సంతసమంది యనఘ నీ కతన

సలలితంబుగ రామచంద్రుని జూడఁ
గలిగె నా శోకాంధకారంబు వాసె
నాలస్యమేల చయ్యన ఋష్యమూక
శైలంబునకు రామజనపాలుఁదోడి

తెమ్మన్న నేఁగి ధాత్రీపాలసుతుల
సమ్మతిఁ దోడ్కొని సరగనేతెంచి
నికటస్థలంబున నిలిపి సుగ్రీవు
నకు విన్నవించిన నయమొప్ప నతఁడు

వచ్చి యా రాఘవేశ్వరునకు మ్రొక్కి
మచ్చిక నతనిచే మన్ననల్గాంచి
యమ్మహామహునిచే నగ్ని సాక్షిగను
నమ్మికల్గొని తాను నమ్మికలొసఁగి

గుహలోపలకి దోడుకొనిపోయి మున్ను
మహిపుత్రి యాకాశమార్గంబునందు

1 క.కొంకకు రఘురాము గొల్వు మేతెంచు ఘ.కొల్వుకేతెమ్ము ఖ. కొల్వుమేతెంచి జ. ఝ. గొల్వుకేతెంచు 2 ఖ.ఘ.జూచి.

దనుజాధముండైన దశకంఠుఁడెత్తు
కొనిపోవు నప్పుడా కుధరంబుమీఁద
వడి మూటగాఁ గట్టి వైచినయట్టి
తొడవులంగడుభక్తితోఁగొంచు వచ్చి
యవనీశునకునిచ్చిఁయవి వచ్చినట్టి
వివరమంతయుఁదెల్ప విని మూర్ఛవో[1]యి
[2]యల్లనఁదెలివొంది యా భూషణముల
నెల్లనేర్పడఁ జూచి యెదనొత్తుకొనుచు.

వ. [3]అప్పుడు దుఃఖావేశంబున రామచంద్రుండేమని శోకించు చున్నాఁడు.

త్రిపుట[4]

(1) హా సతీమణి ధర్మచారిణి హా గుణోన్నత జనకసుత నను
బాసిపోయితివింతలోనే పద్మనయన

(2) ఎంత భయపడి తల్లడించితొ యెంత యడలితొ యెంత బడలితొ
యింతి రావణుఁడెత్తుకొనిచన[5] నేమిసేతున్[6]

(3) నన్ను [7]విడిచియు నిలువఁజాలక నాతి వచ్చితివడవిఁదిరుగను
నిన్ను విడియేనెట్టులోర్తును నీలవేణి

1 చ.బొంది(అ) 2 మెల్లనఁదెలిసి యామెలఁత భూషణము లెల్ల
3 ఘ. అంతట 4 చ. ఆహిరి 5 ఘ.చ.చనె 6 దీని పిదప క. లో
ఓ గుణాంబుధి పూర్ణచంద్రిక యో కృపాంబుధి మథనసన్నుత
ఓ గుణోన్నత నీకు నన్విడిపోగదగునా
గ. నీకు నన్నెడబాయఁదగునా ఘ.నిన్నువాసి నే నోర్వఁగలనా
7 గ. ఘ.నీవుండఁజాలక.



(4) లేఁటి మాయలు మదినిదెలియగలేక పాపపురక్కసునిచే
బోటి నినుఁగోల్పడితి నిఁక నాకేటిబ్రతుకు

(5) [1]ఇందుముఖి నినుఁబాసినప్పుడె యేలపోకను నిలిచెఁబ్రాణము
నిందలకుఁబాలైతి ధరలో నిన్నుఁబాసి
రమణిరో నినుఁబాసినప్పుడె రాతిరే శివరాతిరాయెను
[2]నిముసమైనను నాదుకంటికి నిదురరాదు
పలుకుపలుకున నొలుకనమృతము పలుకనేర్చిన[3] జాణముద్దుల
కలికి చిలుకలకొలికి నిన్నెటగందునొక్కొ![4]
కూడఁ[5] జని యా పసిఁడిమృగమునుగూల్చి చర్మముఁదెచ్చి
నాఁడను, వేడుకలు [6]గనుఁగొనఁగనేరక వెఱ్ఱినైతి
లలన నినుఁగలనైనఁబాయఁగఁగలన, నీ విటలేకయుండినఁ
జలనమొందెను నాదు హృదయము జలజనయనా
నన్ను నీ వెడఁబాయవెన్నడు నిన్ను నే నెడఁ బాయఁజాలను
గన్నెరో యీ వెతలు వచ్చెను గడవఁదగవే.

వ. [7]అని మఱియు [8]నేమనుచున్నాఁడు.[9]

1 క.లో ఈ చరణము లేదు 2 క.గుదులుకొను బాపమున కంటికి నిదురరాదు 3 ఘ. ముద్దుగుమ్మవు 4 ఘ. నెన్నడు గందునయ్యో 5 క.ఘ.కూడదన్నా 6 క.చెల్లింపనేరక ఘ. విహరించనేరక 7 అప్పుడు 8 క.ఖ.ఘ. మరిన్నేమనుచున్నాఁడు 9 చ.లో మొదటి రెండుచరణములు మాత్రమే యున్నవి ఘ.లో. 4,9,10 చరణములులేవు.

జంపె.

తరణికులమునఁ బుట్టి శరచాపములు పట్టి
తరుణిఁగోల్పడుకంటె మరణమే మేలు
నను [1]శౌర్యవంతుఁడని తనపుత్రి [2]నిడినట్టి
జనకవిభుఁ డీ వార్త విని వగవకున్నె
ఒకట నొచ్చము లేకయున్న రవివంశమున
కకట నాచే నింత యపకీర్తి వచ్చెన్

వ. అని పలికి [3]రాఘవేశ్వరుం డెటువలె నుండెను.

అర్ధచంద్రికలు.

కన్నుల నశ్రులు గ్రమ్మగ వగచున్
ఔరా విధివశమని తల యూఁచున్
ఏటికి ప్రాణములిఁక నని తలఁచున్
క్రమ్మఱ సొమ్ములు రొమ్మున నొత్తున్
[4]ఏ గతి నోరుతు నిఁక నని పలుకున్
[5]బాపురె విధి యని ఫాలము ముట్టున్.[6]

1 గ.ఛ. కార్య 2. క. నిచ్చిన 3 ఘ.ఛ. అనిమతిన్నెటువలెనుండెను. చ రామచంద్రుండెటువలెనుండెను ఖ.ఘ.ఝ. లలో నీ వచనము లేదు. 4 క. ఏ గతి నోపుదు నిపుడని 5 ఖ. ఘ. ఛ. లలో నీ చరణములేదు 6 దీని పిదప క.ఖ.లలో,

ఏమే జానకి యెందుబోతివోగదా యేమంటినే నిన్ను నో
భామారత్నమ యోర్వఁజాలగదవే ప్రాణంబు నీ కిత్తునే



వ. అని పలికి వగవ సమయంబిదిగాదు జానకిని సాధించుటకు మున్ను వీని పగదీర్తునని తలంచి సుగ్రీవునితో రామచంద్రుండిట్లనుచున్నాఁడు.

గీ. నమ్ము సుగ్రీవ యింద్రనందను వధించి
నిఖిల వానరరాజ్యంబు నీకునిచ్చు
వాఁడ మీలోన మీకును వైరమైన
కారణంబేమి యనఁబల్కె గపివరుండు.

జంపె.[1]

అఘువర్తనుండు మాయావి యనియెడువాఁడు
రఘువంశతిలక యొక రక్కసుఁడు గలఁడు
వాలితో ననినేసి వాఁడు నిల్వఁగలేక
శైలగుహ చొఱఁబాఱె చని భీతితోడన్.

యీ మేరన్నను మన్మథాగ్ని బొరలన్ ఇట్లేచెగా న్యాయమే.
నామీఁదన్ దయలేక పోతివటవిన్ భామామణీ జానకీ.
శా. ఓ చంద్రానన యో చకోరనయనా యో పుష్పగంధీ సఖీ
భూచక్రంబున నిన్నుబోలరె సతుల్ బొల్పందగాఁ జూచినన్
… … … …
నీ చాతుర్య లసద్విలాసమునకున్ నిన్నెంతునే జానకీ.
1. ఛ.పాడిరాగం.

చనినఁ బోవఁగనీక చనియె వెంబడిఁదాను
వనచరేంద్రుఁడు నన్ను వాకిటనె[1]యునిచి
చని వానితో నొక్క సంవత్సరముపోరె
ననిమిషాధిపసూనుఁ డాబిలములోనన్.

[2]అర్ధచంద్రికలు.

అంతనెత్తురుటేఱు లంతటనె[3] వచ్చెన్
రక్కసుని ఘోషములు వెక్కసములాయెన్
వినరాకపోయెఁ గపివీరవరు పలుకున్.

వ. [4]అంత నేను చింతాక్రాంతుడనై రాక్షసునిచేత వాలి మృతుండాయెనని నిశ్చయించి యా గుహవాత నొక్క పాషాణంబుఁద్రోచి యింద్రజునకుఁ దిలోదకంబులు విడిచి కిష్కింధకు వచ్చునప్పుడెటువలెనుండెను.

కుఱుచజంపె.[5]

వనచరోత్తములెల్ల వచ్చి – మంచి
దినము చేకొని నన్నుఁదెచ్చి
కపిరాజ్య పట్టంబు గట్టిరెల్ల
కపులు చూడఁగ మూఁకగట్టి.[6]

1 ఖ.ఘ.చ.వాకిటను నునిచెన్ 2 చ.నాట జ. రేకులు 3 క. అంతనేవచ్చెన్ 4 ఖ. చ. ఛ. చింతాక్రాంతుండనయ్యేను 5 ఛ.త్రిభంగులు 6 గ. వైభవంబలరంగ వచ్చీ – వానరు లుభయపార్శ్వములందునుండి – అని రెండవచరణము పిదపఁ గలదు. ఘ.చ.ఛ॥లలో రెండు చరణములుమాత్రమే గలవు.



[1]మెఱయ నను దొరను గావించి – కొలిచి
రిరుగడల భక్తిచే మించి.

ద్విపద.

అంత నా రాక్షసుననిలోనఁ ద్రుం[2] చి
సంతోష [3]చిత్తుఁడై చనుదెంచి వాలి
[4]యగ్గిరిగహ్వరంబంతయుఁదిరిగి
యగ్గుహవాతశిల నుగ్గుగాఁ దన్ని,
యచ్చోట నను గానకాగ్రహంబొదవఁ
జెచ్చెరఁ గదలి కిష్కింధకు[5] వచ్చి,
వనచరకో[6]టి కొల్వంగ నున్నట్టి
ననుఁజూచి పలికె వానరులు భీతిల్ల,
ఓరి దుష్టాత్మ! సహోదరుఁడనుచుఁ
గూరిమి నిను నమ్మి గు[7]హవాత నునిచి
పగఱపైఁజనిన నా పాటు [8]గన్గొనక
తెగి రాజ్యభారంబు దీర్పవచ్చితివి
చేటు గోరుచు నున్న చెనటివి నీవు[9]
పాటించి నమ్మితి బంధుండవనుచు.[10]

1 క. ఖ. గ. మెఱయనను దొఱజేసి మించి, ముదము మెఱయగొల్చిరి భక్తిమించి 2 ఘ. గెల్చి 3 ఖ॥ యుక్తుఁడై 4 క.ఖ.చ.జ.లలో నీ ద్విపద కానరాదు 5 ఝ. కిష్కింధకేతెంచి 6 క. ఘ. చ. ఛ. కోట్లు 7 క. ఖ. గ.ఛ. జ. గుహచెంత 8 క.ఖ.ఘ.చ.ఛ.జ.ఝ పాటుగైకొనక 9 క. నిన్ను 10 ఖ.గ.ఘ.చ.చేటు గోరుచునున్న చెనటి నెవ్వాఁడు, పాటించినమ్మనే బంధువటంచు, జ.బంధుఁడవుగావు, గ. బంధుఁ డనుకొంటి.

ద్రోహివి నినుఁబట్టి త్రుంపక రోష
దాహంబు తీఱదు తపనజ నాకు,
నని పల్కి నా పత్నియగు రుమాకాంత
గొని నా ప్రధానులఁగొట్టి నాతోడ
కదనంబు సేయనక్కడ నిల్వలేక
[1]కొదుకుచు వచ్చి యీ కొండ నెక్కితిని
ఈ కొండ [2]యవ్వానరేశ్వరుండెక్క
రాకుండ శపియించె రఘురామతొల్లి
[3]యనఘుఁడైన మతంగుఁడను మహామౌని
యనిన సుగ్రీవున కనియె రాఘవుఁడు.

వ. [4]ఏమికతంబున వాలికీకొండ నెక్కరాకుండ మతంగుండు శపియించె
నని యడిగిన రామచంద్రునకు[5] కపిచంద్రుండేమనుచున్నాఁడు.

అటతాళము.[6]

అసురవీరుఁడు గలఁడు దుందుభి యనఁగనొకఁడు, నిర్జర
విసరమును బలుమాఱుగెలిచిన విజయశాలి.
అనఘ వాఁడొకనాఁడు మహిషంబగుచువచ్చి, వారిధి
ననికిఁబిలిచినఁజాల భయపడి యంబురాశి.
ఘనతరంబగు రత్నజాలము కానుకిచ్చి, పలికెను
దనుజవల్లభ వెఱతు నీతోఁదలపడంగన్.

---

1 ఖ.చ. కొదకక. 2 క. ఖ. ఘ. ఛ. యవ్వానరేంద్రునకెక్క 3.గ.ఘ.ఛ.అనఘాత్మ మాతంగుఁడను. 4 ఖ. ఘ. ఛ. జ. ఈ పర్వతము వాలి కెక్క రాకుండ నేమికతంబున ఝ. ఈ కొండ యవ్వాలి కెక్కరాకుండ నేమి నిమిత్తంబున 5 ఝ. సుగ్రీవుండేమనుచున్నాఁడు. 6 చ. గంభీర నాట ఝ.త్రిపుట.



ఈ జగంబున వింధ్యపర్వతమేమొ కాని, నీతో
నాజికెంతటి [1]వాఁడుగావలె నసురవర్యా.

వ. అనిన విని [2]ధైర్యగుణావంధ్యంబగు వింధ్యంబు కడకేఁగి తనసత్త్వంబు,
చూపెనట యెటువలెను.

అర్ధచంద్రికలు.[3]

శృంగములఁ [4]బడఁబొడిచె నగ్గిరి శృంగములను
పాదములఁబడఁదన్నె నగ్గిరి పాదములను
గండములఁబడఁద్రోచె నగ్గిరి గండములను.

ద్విపద. అపుడు చిత్తంబులో నతి భీతినొంది
విపుల సంభ్రమముతో వింధ్యాద్రి విభుఁడు
దనుజవల్లభునకుఁ దనయందుఁ గల్గు[5]
ఘనతరవస్తువు ల్కానుకలిచ్చి
దానవాధీశ! నా తరమె నీ తోడఁ
బూని కయ్యముసేయఁ బోయి వేగంబె
అసమాన [6]బలశాలియగు వాలితోడఁ
గసిదీర యుద్ధంబు గావింపు మతఁడు
నీకు మార్పడి పోరనేర్చు నటన్నఁ
జేకొని వాఁడు కిష్కింధకు వచ్చి[7]

---

1 క.ఘ.చ.ఛ. వారురావలె 5 క.గుణాద్యవంధ్యంబగు ఛ.గుణవంధ్యంబగు 3 చ.రాగంపాడి......4 అచ్చులో 'పడ'యను పదము లేదు 5 ఖ.చ.నున్న 6 గ.ఘ.చ జయ 7 ఝ. కిష్కింధకేతెంచి.

గుహలెల్ల ఘూర్ణిల్ల కొండలు దుల్ల
మహి [1]తల్లడిల్ల సామజములు [2]డిల్ల
ననిసేయఁ బిలచిన నసురేంద్రు [3]మీఁద
వనచరమండలేశ్వరుఁడు కోపించి.

అటతాళము.[4]

రోషమున గుహవెడలి శైలవిరోధి సుతుఁడు, మహిష
వేషమునఁ బొలుపొందు దానవవిభునిఁ జూచి,
రెండు కొమ్ములు [5]పట్టుకొని పోకుండ నాఁగి[6], కపినా
థుండు [7]మాయాదైత్యు మహిఁబడఁద్రోచి చంపెన్.
లీల మీఱఁగఁ జంపి వాని కళేబరంబున్, దన్నెను[8]
జాలఁ బౌరుషమొప్ప నొక యోజనము పోవన్.
[9]తన్నినప్పుడు దానవుని రక్తంబు వచ్చి, మెండుగ
[10]నిన్నగేంద్రము మీఁదఁబడిన సహింపలేక,
బల్లిదుండు మతంగముని శాపంబొసంగెన్, వాలికి
నెల్లకాలంబిమ్మహీధరమెక్కకుండన్.
ఆ కళేబరమంత దూరంబరుగఁ జిమ్మన్, వాలికిఁ
గాక చెల్లునె యన్యులకు రాఘవనృపాలా.

వ. అని పలికి యా కళేబరంబు డగ్గఱకు [11]రామచంద్రుందోడ్కొనిపోయి సుగ్రీవుండేమనుచున్నాఁడు.

1 క.ఖ.ఘ.చ. మహిపెల్లగిల్ల, 2 క.ఖ.గ.చ. దుల్ల 3 గ.తోడ 4 చ. ఆహిరిరాగం జ.ఝ. త్రిపుట 5 ఖ.పట్టిమతి 6 అ.పోకుండవాని 7 ఖ.మూర్కొని 8 ఝ. చిమ్మెను 9 ఝ. చిమ్మినప్పుడె 10 ఝ.నిమ్మహీధరముపై 11 క.ఖ.ఘ.జ. రఘుపతిని.



జంపె.

[1]ఇది యొక్క యోజనము హెచ్చుగాఁజిమ్ము నీ
పదపద్మయుగమునకు బలిమిగలదేనిన్
వాలికంటెను నిన్ను వరబలాధికుఁడనుచు
జాల నమ్మఁగవచ్చు జనపాల తిలక.
[2]చెలువొందనిటుసేయఁ జేరు ధైర్యము నాకు
బలకాంక్ష చేకూరు భక్తిచే నిపుడు.

గీ. అనిన విని రాఘవేశ్వరుఁ[3] దలఁతినవ్వు
నెమ్మొగంబునఁజిగురొత్త నిలిచి పాద
వనరుహాంగుష్ఠమున జిమ్మె దనుజవరుని
[4]సముదితాంగంబు పదియోజనములఁ[5] బడగ.

వ. ఇవ్విధంబునం దుందుభికళేబరంబు తన [6]బొట్టనవ్రేలఁ బదియోజనంబుల పొడవు బడఁజిమ్మి నిలిచిన రామచంద్రునితో సుగ్రీవుండేమనుచున్నాఁడు.

[7]త్రిపుట.

నరవరోత్తమ వాలి చిమ్మెడు నాఁడు దైత్యకళేబరంబున
నరయనున్నవి రక్తమాంసము లధికముగను.

1 క. గ. ఘ. చ. ఇది యోజనంబునకు హెచ్చుగా నటకునీ, పద పద్మమున జిమ్ము బలిమిగలదేనిన్ 2 క. ఖ. ఘ. చలలో నీ చరణము లేదు. 3 జ. ఝ. అలరి నవ్వు, మొలకమొగమునఁజిగురొత్త 4 క. ఖ. సమధికా 5 గ.ములపొడవు 6 ఖ. బొటమనవ్రేల 7 చ. ఆహిరి.

చిమ్మితివి నేఁడస్థి మాత్రము చిక్కియున్నదిగాన[1] మిక్కిలి
నమ్మలేనే[2] నధిక బలుఁడని నరవరేణ్యా
ఇట్టి సంశయమడఁగుటకు నా యిచ్చ నొక్కవిధంబు దోచెను-
గట్టిగా వినిపింతు నది విను ఘనతమీఱన్.

అటతాళము.

జోడు [3]గూడక వక్ర[4] గతులగు నేడుతాళ్లన్, సరిగాఁ[5]
గూడఁ గౌఁగిటఁ [6]బట్టి యాకులఁగోయు వాలి
తరువులేడును గాఁడ నొక యస్త్రంబు దొడిగి, యేసిన
వరబలాధికుఁడనఁగ[7] వచ్చును వాలికంటెన్[8]
అనుచుఁ బలికిన నవ్వి రాఘవుఁడమ్ము దొడిగి, యేసెను
[9]ఘనతరంబగు నేడుతాళ్లను గాఁడి పాఱన్
తరువులేడును గాఁడి యా భూధరము గాఁడి, శేషుని
పురము [10]గనుఁగొని శరముగ్రమ్మఱఁ బొదికివచ్చెన్.

వ. అప్పుడు రామచంద్రునకు సుగ్రీవుండు సాష్టాంగదండప్రణామంబు సమర్పించి యేమని [11]కొనియాడుచున్నాఁడు.

1 గ, ఘ, కాక 2 క. ఖ. గ. చ. నిను 3 ఖ. బాయక 4 చ. ఛ. వక్రమగునీ 5. ఖ. ఘ. చ. ఛ. నొకపరి 6 గ.జేర్చి 7 క. ఖ. ఘ. చ దగునిను 8 పిదప క. నీ యమోఘశరంబు రయమున నిగుడజేసి, నా మది, పాయకుండెడి. భయము మాన్పుము భానువంశా 9 చ. ఘనబలంబున 10 ఖ. గైకొని 11 గ. స్తుతింపుచు ఘ. ఏమని స్తోత్రంబు సేయుచున్నాఁడు చ. కీర్తింపుచున్నాఁడు.



జంపె.[1]

భుజవినిర్జిత తాల బుధవిహంగరసాల
రజనీచరాభీల రామభూపాల
దివిజనార్చనలోల తేజోబలాభీల
[2]రవివంశసంశీల రామభూపాల
సమరాగ్ర జయశీల శత్రుజనవాతూల
రమణీయగుణజాల రామభూపాల,[3]
అని [4]మఱియు సుగ్రీవుండేమనుచున్నాఁడు.

త్రిపుట[5]

దేవ నీ మహిమంబు తెలిసియుఁదెలియనైతి మనంబులోఁ బ్ర
జ్ఞావిహీనుఁడనైతి మిక్కిలి జడుఁడనైతిన్.
[6]నీకె యీ శరలాఘవము దగు నీకెతగు నీ చిత్రమహిమము
లోకులకు లేదఱయఁగా నే లోకములను
కరుణతో నా నేరమంతయుఁ గాచి [7]యాపదలెల్ల దీర్చియుఁ
బరమపావన యేలు నను నీ బంటుగాను

1 చ. రామప్రియ 5 క.గ.ఘ.ఝ. రాజధర్మవిశాల 3 క. ఖ. గ.ఘ. చ అని మఱిన్నే మనుచున్నాఁడు 4 చ. ఆహిరి 5 ఘ. జయ శుభాకర రామ జయముత్తమాకామ (ఛ జయజయోత్తమకామ.) జయభూపతేరామ జయకృపాసీమా 6 క.ఖ.గ.ఘ.చ.ఛ.లలో నీ చరణము లేదు. 7 గ. చ. నా పగయెల్ల.

(4) [1]శరణుఁజొచ్చిన వానిఁగాచుట జానకీపతి యుత్తమంబయి
వఱలుఁగావున నన్నుఁగావుము వాలి యెదురన్.

(5) నిన్ను నమ్మితి నన్నుఁగావుము నిక్కమిల నా దైవమైతివి
సన్నుతింపఁగ నెంతవాఁడను సరసిజాక్షా.

వ. అని సన్నుతించిన సుగ్రీవునిం జూచి శ్రీరామచంద్రుండు దయారససమన్వితుండగుచు నేమనుచున్నాఁడు.

తే. [2]పొమ్ము సుగ్రీవ కిష్కింధపురమునకును
వాలితోఁగూడ యుద్ధంబు లీలజేయు
నాదు శరముల నాతని నమరద్రుంచి
నిఖిల వానర రాజ్యంబు నీకు నిత్తు.

వ. అని పంపి తానును వెంబడి లక్ష్మణసహితంబుగా వచ్చి యొక్క వృక్షంబుచాఁటున నుండెనప్పు డెటువలెనుండెను.

ద్విపద. [3]దినకరతనయుండు దేవేంద్రతనయు
ననిసేయఁ బిలిచిన నా యింద్రసుతుఁడు

1 ఘ. చ. ఛలలో 4,5. చరణములు లేవు.
క. ఖ. గల యందు (4,5) పైవానికి మాఱుగా
దివిజవందిత శరణురాఘవ దేవదేవ మునీంద్రసన్నుత
భువనరక్షణ నన్నుగావుము భూవరేణ్యా.
2 ఖ. చ. ఛ. జ. ఝ. పొమ్ము సుగ్రీవా కిష్కింధకుఁబోయి వాలి తోడ యుద్ధంబు సేయుచుండుము. మదీయశరఘాతంబున వాలిని ద్రుంచి, నిఖిలకపిరాజ్యంబు నీకుఁ బట్టంబుగట్టుదు, అని వచనము గలదు. 3 ఖ.ఘ.చ. దినకరసుతుఁడేఁగి దేవేంద్రతనయు.



కినుకతో వచ్చి సుగ్రీవుని ఱొమ్ము
తన ముష్టిఁబొడిచినఁ దపననందనుఁడు
జడియక యొక మహాశైలశృంగంబు
వడి మీఱఁగొనివచ్చి వాలిపై వైవ
బలభేది సుతుఁడది పగులంగఁ దన్ని
జలజాప్తసూను మస్తకమఱచేత
మొత్తిన నొక్కింత మూర్ఛిల్లి తెలిసి
యత్తఱి సుగ్రీవుఁడచలేంద్ర మొకటి
పెకలించుకొనివచ్చి భీకరధ్వనులు
ప్రకటించి దేవతాపతి పుత్రునేయ[1]
దానిచేఁగడు నొచ్చి దశకంఠువైరి
భానుజుఁ జొరఁబడి పట్టుకపోదువ
[2]బలమఱి రఘురాముపై దృష్టి నతఁడు[3]
సొలవక దిక్కులు చూచుచునుండె.

వ. [4]అయ్యవసరఁబున వృక్షంబుచాటున నుండి [5]రామచంద్రుడేమని వితర్కింపుచున్నాఁడు.

1 క. ఖ. గ. ఛ. నేసె ఘ.వైవ 2 గ.ఛ. పలుమాఱు 3 ఝ.బలువిడి 4ఖ. గ. ఘ. చ. అప్పుడు 5 గ.రాఘవేశ్వరుండు.

ఏకతాళము.[1]

ముక్కులు చెక్కులు మూపులు వీపుల్
ప్రక్కలు పిక్కలు బరులును దరులున్
స్వరములు శిరములు జానులు వీనుల్
కరములు నురములు కాళ్లును వ్రేళ్లున్
[2]ఎక్కువతక్కువ [3]లింతయు లేకన్
ఒక్కరూపమున నున్నవి చూడన్.

గీ. ఏర్పరింపఁగ రాకున్న నితఁడు వాలి
యితఁడు సుగ్రీవుఁడని యెట్టులెఱుఁగవచ్చు
నెవ్వఁడీల్గునొ తొడిఁబడ నీ యమోఘ
సాయకంబేయనని రాముఁడేయకుండె.

వ. అంత నొక్కవిధంబున వాలిచేత విడిపించుకొనివచ్చి ఋశ్యమూక పర్వతం[4] బెక్కి తన్నుఁజేరవచ్చిన రామచంద్రునితోఁ దలవంచుకొని సుగ్రీవుం డేమనుచున్నాఁడు.

1 ఛ. సౌరాష్ట్ర జ. రేకులు ఝ. అర్ధచంద్రికలు 2 ఖ.గ.ఘ.చ. ఛ. లందీపాదము గానరాదు 3 క. లేమియునెఱుఁగక 4 ఖ. ఘ. బెక్కెనట రామచంద్రుండు దన్ను జేరవచ్చిన



త్రిపుట.[1]

దేవనమ్మితి [2]నిన్నుఁ గరుణాదృష్టిఁజూచెదవనుచు [3]నయ్యో
కావవైతివి వాలిచేతను గాసి[4]పడగాన్
నిజము పలికితి వాలిఁ జంపెద నిన్నుఁగాచెదనంచు నయ్యో
భుజబలోన్నత యింతలోనే బొంకఁదగునే
ఇనకులుండవు సత్యసంధుఁడవీవు బొంకితివనఁగ[5] వచ్చునె
యనఘ యిటువలె నగుట నా పుణ్యంబుగాక.[6]

ద్విపద. అనిన సుగ్రీవునకనియె రాఘవుండు
వనచరోత్తమ యేల వగచెద వింక[7]
వారక [8]చూడఁగా వాలిరూపంబు
నీ రూపమొక్కటై [9]నియతితో నుండ
నేయ కుండితి నింతె యిమ్మహాఘోర
సాయకంబెవ్వని జంపునో యంచుఁ
గరమొప్పునట్టి యీ గజపుష్పమాల
ధరియించిపోయి యుద్ధము సేయుచుండు
[10]మిప్పుడేమియుఁ జెప్పనేల సుగ్రీవ
యప్పుడు చూడు నా యంతరంగంబు.

1 చ. ఆహిరి 2 ఖ.చ.నన్ను 3 జ.కటకట 4 క.పడితిన్. 5 ఝ. జెల్లునె 6 గ. గాదె 7 క.ఖ.ఘ.చ. వింత 8 ఖ.ఘ.చూచిన 9 క.ఖ.గ.ఘ.చ.జ.ఝ. నెఱితోడనున్న 10 ఖ.ఘ.ఝ.ఇపుడేమియును జెప్పనేల సుగ్రీవ
యపుడు చూచెదవు నా యంతరంగంబు

నావుడు రఘురామునకు జాగిమ్రొక్కి
[1]భూవిభుఁడిచ్చిన పుష్పదామంబు
గళమున[2]నిడిపోయి కమలాప్తసుతుఁడు
బలభేదినందను బవరమ్మునకును
బిలిచిన విని రోషభీషణాకార
కలితాత్ముఁడై వాలి కడు నవ్వి పలికె.

అటతాళము.

చంపఁజాలక విడిచిపెట్టిన సరకు గొనక, వీఁడొక
తెంపుగల మగవానివలెనే తిరిగివచ్చెన్
వీని నిఁక మఱి ప్రాణములతో [3]విడిచిపెట్టం, జెల్లదు
పూని చంపెదనంచు నంతఃపురము వెడలెన్
తార యడ్డమువచ్చి నయమరుదారఁ బలికెన్, విజయో
దార యేటికి బోయెదవు రవితనయు మీఁదన్
నిన్న నీచే భంగపడి చెడి [4]నేడువచ్చునె పోరికిన్, తిరిగియు
పన్నతనమున నొక్కబలియుని ప్రాపులేక
అనఘ యంగదుచేత నొకకార్యంబు వింటిన్, దశరథు
పనుపునను రాఘవుఁడు కాననమునకు వచ్చెన్.[5]

1 ఝ. భూవరు 2 ఖ.గొని 3 ఘ. నాకుఁజెల్లదు 4 ఛ.నేఁడు నీతో ననికివచ్చుట 5 పిదప. క. ఖ. చిత్రకూటాచలమునందు విచిత్రముగను, జనకుని
పుత్రియును లక్ష్మణుఁడు భూపతి పొలుపుమీరన్
సుప్పనాతిని ముక్కుగోసిన సొరదినదియు, ఖరునకు
జెప్ప, దైత్యులతోడవచ్చెను చెనటియసుర
వారిజంపె సురారి బంపగవచ్చె మృగమై వచ్చిన
మారిచుండను దైత్యుఁజంపెను మనుజవిభుఁడు.



వనితఁగోల్పడిపోయి యలదశవదనుచేతన్, దినకర
తనయుఁ[1] గైకొని బాసలిడెనట నిను వధింపన్
ఆ మహాత్ముఁడు మనుజమాత్రుండనఁగరాదు, త్రిభువన
ధాముఁ డచ్యుతుఁ డతని [2]గెలువగ దరముగాదు
[3]రమణతో సుగ్రీవునకుఁ గపిరాజ్యమిచ్చి, గొబ్బున
సమరభీకరుఁడైన రాఘవు శరణుసొరుము.[4]

వ. అని పలికిన చిఱునవ్వునవ్వి యవ్వీరాగ్రగణ్యుండు[5] తారతో నేమనుచున్నాఁడు.

జంపె.

గతిలేక పోయి రాఘవు[6] మఱుఁగుఁజొచ్చె రవి
సుతుఁడు [7]నా కేమిటికి సుదతి యీ రోఁత
ననువంటి బలసమేతుని విడిచి చేపట్టె
నినతనూజుని రాముఁ డే నీతిపరుఁడు
దశకంధరునిచేతఁ దరుణిఁగోల్పడినపుడె
దశరథాత్మజు లావు తలఁపనేమిటికి
చాలు నీ పనిలేని [8]జోలి యేమిటికి రణ[9]
కేళిఁ జంపెదను సుగ్రీవు [10]నిదెపట్టి

ద్విపద. అని తార మదిలోని యడలు వారించి
ఘనగతి కిష్కింధ కదలి యేతెంచి

1 ఝ. గనుగొని 2 గ.చ.గెల్వను 3 ఖ.రమణరో 4 ఖ.బొందు 5.ఖ.ఘ.చ. వీరాగ్రణి 6 ఖ.శరణు 7 ఘ. నాకేటికి 8 చ.ఛ.జాలి 9 గ.ఛ.ఏటికి సమర 10 క.సుగ్రీవుచే.

యుగ్రనిశ్వాసముల్ హుమ్మని వెడల
సుగ్రీవు ముందఱ శూరతఁ బలికె
నోరి నాతో నిన్న యుద్ధంబు సేసి
[1]పాఱియు నిపుడేల పఱతెంచితీవు.
నీతియు సిగ్గును నెఱయంగ విడిచి
[2]యే తెంచితివి శిరమిదే త్రుంచువాఁడ
[3]నిలునిలుమని గర్వ నిర్వాహ మహిమ
తలపడి ఘోరయుద్ధము సేయు[4]తరిని
వాలిశౌర్యమునకు వడి నిర్వహింపఁ
జాలక భీతుఁడై జలజాప్తసుతుఁడు
వడిచెడి పాఱిపోవను గాళ్లురాక[5]
[6]తడఁబడఁగా నింక తడయరాదంచు
మెల్లనచేరి[7] సౌమిత్రిచేనున్న
విల్లందుకొని రామవిభుఁడెక్కుపెట్టి
యురగేంద్ర నిభమైన యొక దివ్యశరము
తిరమొప్ప సంధించి తెగనిండఁ[8] దిగిచి
వానరాధీశ్వరు వక్షస్థలంబుఁ
బూనిక గుఱిసేసి పొంచి యేయుటయు
ననలకీలలు గ్రమ్మ నమ్మహాశరము
చని వాలిఱొమ్ము వెచ్చని నెత్తురొలుక,

1 క. ఖ. పాఱి యెప్పటివలె పాఱుదెంచితివి 2 క. ఖ. ఏతెంచుటకు శిరంబేఁద్రుంచువాఁడ 3 చ.ఛ. నిలునిలుమీయని నియతితోఁబలికి 4 ఖ.చ.నపుడు 5 గ. లేక 6 ఛ. తడబడుచో 7 క. ఖ. లేచి 8 క.ఖ.దీసి



[1]సరికట్టి నప్పు డాశక్రనందనుఁడు
శరము తోడను గూడ జగతిపై వ్రాలె.

గీ. తరువులేడు గాఁడి డగ్గరి గిరి దుల్చి
జగతి[2]గాఁడి యురగ జగతి[3]గాఁడి
[4]దొనకు వచ్చునట్టి మనుజేశుబాణంబు
ప్లవగనాథుఁ [5]దూఱి పాఱదయ్యె.

వ. [6]అంతందన్నుం జేరవచ్చిన రామచంద్రువంకం జూచి వాలి యేమను చున్నాఁడు.

త్రిపుట.[7]

నాయమెఱుఁగక చంపితివి నరనాథ పాపముఁ గట్టుకొంటివి
బోయవింతియె కాక నీవొక భూమిపతివా.
బ్రాఁతి యయ్యెనె సకలధరణీ భారనిర్వహణైకభుజునకుఁ
గ్రోఁతిమాంసంబేల [8]తలఁచితి క్రూరబుద్ధిన్.
అన్నదమ్ములు మేము మాలో నలిగి చిత్తములోనఁ[9] బోరుచు
నున్ననీకుఁ బ్రసక్తిగలదే యొకని దునుమన్
ఏవగింపక మౌనివయ్యును హింసఁజేసితి[10] వదియు దొంగిలి
భూ విభుండవుగావు తపసివిగావు నీవు.
తప్పు గలిగిన నాజ్ఞవెట్టను[11] తగును భరతేంద్రునకు న్యాయము
తప్పి [12]నీకు వధింపఁజెల్లునె[13] తపసివర్యా.[14]

1 చ. సరిగట్ట 2 ఖ. ఘ. నాటి 3 ఛ.జూచి 4 గ.మగుడిదొనకువచ్చు 5 క. దుస్సి 6 ఖ. ఛ. అప్పుడు గ.చ.అయ్యవసరంబున ఘ. అని 7 జ. జంపె 8 క. కోరితి 9 ఛ.బొగులుచు 10 క. వకట 11 ఖ.ఘ చ. ఛ. తగవు తగును ధరణీంద్రులకు న్యాయము 12 ఖ.నీవు 13 ఖ.వయ్యున్.

వ. అని మఱియు[1] నేమనుచున్నాఁడు.

జంపె.

కరుణాపయోధి రాఘవుఁడు ధర్మాత్ముఁడని
[2]నరులెంచఁగాఁ గాక నమ్ముదునె నిన్ను
బలిమిగా నీవింత పాపకర్మంబునకు
[3]తలఁచు టే నెఱుఁగ కెంతయు మోసపోతి
నను[4] బేరుకొని పిల్చి నా ముఖాముఖి నిల్చి
జననాథ పోరాడి చంపలేవైతి
పొంచి యేసితి రామభూపాల [5]కులధర్మ
మెంచుకోలేవైతి [6]వెంతచేసితివి
శ్రీరామ నీరామఁ జెఱఁగొన్న రావణుని
వారధుల ముంచితిని వాలమునఁ[7] జుట్టి
ఒకమాట నాకుఁ [8]జెప్పకపోయితివి గాక
[9]సకలదైత్యుల దున్మి జానకినిదేనె.

వ. [10]అనిన రామచంద్రుండు వాలితో నేమనుచున్నాఁడు.

1 ఖ.ఘ.చ. ఛ.మరిన్నే మనుచున్నాఁడు. 5 క. ఖ. నరులెంచుకోగాను నమ్మితినినిన్ను 3 జ. గడికట్టుకొనుట యెఱుఁగక మోసపోతి 4 గ. ఘ. నా పేరకొనిపిల్చి 5 ఖ. ఘ. నృపధర్మ 6 గ. వింత 7 గ. ఘ.చ. గట్టి 8 క. దెల్పకపోతివిటుగాక 9 క.ఛ.యంత దైత్యుని దునిమి యవనిజను దేనా ఒకమాట నాతోడ నొనరంగఁ దెల్పవైతకట రావణుదునిమి యా సీతఁ దేనె 10 క. అనిన విని రాఘవేశ్వరుఁడు ఘ. రామచంద్రుఁడు.



జంపె.

(1) ఏల కపివర్య! యీ పాలుమాలినమాట
లోలి నాడెదు [1]శౌర్యశాలివై యుండి

(2) రోసమున నిజసోదరుని యాలిగైకొన్న
దోసకారివి నిన్ను ద్రుంపనే[2]తగవు

(3) పరమధార్మికుఁడైన భరతవిభు పంపునను
[3]జరియించుచును దోషకరుఁ జూడఁగలమ.

(4) పొంచి యేసితి వంటి భువిలోన మృగములను
పొంచి [4]యేయకయున్నఁ బోవె దవ్వులకు

(5) [5]ధర్మమే జయమనుచుఁ దలఁపనేరని ఘోర
దుర్మార్గులకు బ్రతుకు దూరమై చనదె.

వ. అని పల్కుసమయంబున వాలి మూర్ఛాగతుండయ్యెనట[6]
యెటువలెను.

ద్విపద. అంత నా వృత్తాంత మగచరుల్గొంద7
అంతఃపురంబున కరిగి వేగంబె

1 చ. కార్య 2 క.ఝ. ద్రుంపనేతగును 3 క. చ. చరియింపుచుండి దోషము చూడఁగలమే. క. ఖ. ఘ. చ. చరియించుమేము దోషము చూడగలమా. 4 ఖ. వేయక 5 చ.లో 2,3, చరణములు లేవు. కడపటి చరణము క. ఖ. గ.ఘ. చ, ఛలందు లేదు 6 చ. నప్పుడెటువలె నుండెను 7 ఘ. అగచరుల్గొంచు.

తారతో వినుపింప ధైర్యంబు వదలి
దారుణంబగు మూర్ఛ దద్దయు మునిఁగి
మెల్లనఁ దెలిసి యా మీనాక్షిహస్త
పల్లవంబులు[1] సాఁచి పాపట చెదర
వడి[2] మోదుకొనుచును వాలుఁగన్నులను
వడియు[3] బాష్పజలంబు వఱదలై పాఱ
నడుగులు తడఁబడ [4]నఱుపేదనడుము
గడగడ వడంక ముక్తామణుల్ రాల
పెనఁగొన్న పెన్నెరు ల్పిఱుఁదుపైఁ[5] దూలఁ
జనుదెంచి జీవితేశ్వరుమీఁద[6] వ్రాలి[7]
ఎలుఁగెత్తి బెట్టుగానేడ్చి ప్రాణేశు
తలయెత్తి మెల్లనె తనతొడఁ జేర్చి[8]
పయ్యెద కొంగునఁ బతిముఖాంభోజ
మొయ్యనఁ దుడుచుచు నువిదయిట్లనియె.

అటతాళము.[6]

కపికులోత్తమ! కపిశిఖామణి!! కపివతంసా!!! నిర్మల
కపికులాంబుధి పూర్ణహిమకర కపివరేణ్యా!

1 గ. దాచి 2 చ.మొత్తు 3 జ.ఝ.బాష్పంబులు 4 క. నల ఖ. ఘ.ఛ.నటి. 5 ఖ.ఘ.చ.ఛ. దూగ 6 గ.జీవితేశ్వరునిపై. 7 చ. జనుదెంచి చనుపైట జాఱంగవేగ, కదనరంగమునకు కణకతోవచ్చి, వడితోడ జీవితేశ్వరునిపై వ్రాలి. 8 ఝ.తలకెత్తుగా తొడతలగడఁజేర్చి 9 ఖ. జ. త్రిపుట ఝ. జంపె ఆహిరిరాగము.



ఎల్ల లోకము లేలునట్టి సురేంద్రునకు బుట్టిన
బల్లిదుండవు నీవు [1]మనుజుని బారిఁబడితె
అలుక మీరఁగ రావణాసురు నబ్ధులందున్ ముంచిన
బలసమున్నతి నేడు తొలఁగెనె ప్రాణనాథ!
అమృతవారిధి [2]ద్రచ్చి దివిజులనాదుకొన్న మగఁటిమి
సమసిపోయెనె నేఁడు కపికులచక్రవర్తి
[3]రామచంద్రుండు నరుఁడుగాఁడు పురాణపురుషుండనుచు [4]నయ్యో
వేమఱును బలవించి చెప్పిన వినకపోతి
ఏమిసేయుదు [5]శోకవారిధి నెట్లు గడతు దైవము
నేమియని పలవించిదూఱుదు [6]నెందుఁజొత్తున్.
[7]క్రాలు గన్నులనీరు వఱదలుగాఁగనేడ్చు నంగదు
నేల మాన్పవు సుతునిపై దయ యెందుఁబోయెన్.

వ. [8]అని మఱియు నేమను చున్నది.

జంపె.

ప్రాణేశ! నీవంటి పతి జన్మజన్మములకు
నేణాంకబింబాస్య [9]కిల గలుగగలదె

1. ఝ.ననుజుని 2 ఛ.దరిచి 3.ఖ.లోనీ చరణములేదు. 4.క. మిక్కిలి 5. గ.చ.ఛ.సాగరమెట్లు 6.ఘ.ఈ చరణము లేదు. 7. క.ఖ.గ.ఘ.చ.ఛ వాలుఁగన్నుల నీరు వరదలువారనేడ్చు 8. క.ఖ.ఘ.చ. మఱియున్నే మను ఛ. యందీవచనములేదు 9. ఖ.కేలసిద్ధించు గ. కికనెందు గలుగు జ.కేలగల్గెడిని

కపికులోత్తమ రాయిగాఁబోలు నా గుండె
యిపుడు తుమురైపోవదేమిసేయుదును
నాపాలి [1]దేవుఁడవు నా ప్రాణనాథుఁడవు
నీ పొందులేకున్న నే నెట్టు [2]లోర్తు
పలుమాఱు నావంటి పాపాత్మురాలికిని
నెలమి నీ సంసర్గ[3]మేల సిద్ధించు
వనచరోత్తమ నీవు చనినలోకంబునకు
నెనయ వచ్చెదఁగాక యికనుండ[4] గలనే

వ. అని [5]పలికి తన యెదురనున్న సుగ్రీవునిం జూచి తారయేమనుచున్నది.

జంపె.

భానువంశజుఁడు [6]నీపాలింటి దైవమై
వానరేశ్వరుఁజంపె వర్ధిల్లుమిఁకను
ఏ పాటి పౌరుషము[7] హెచ్చె నిందుల నీకుఁ
[8]బాపమని మదిలోనఁ బరికింప వైతి

1. క.ఖ.దైవమవు 2.క.ఖ.ఛ. నేనెట్లునిలుతు జ. నేనెట్లుగడతు 3.ఖ.మిలగలుగఁగలదే. 4.ఛ.నుండనేలా ఘ. నొండుగలదే 5.క. శోకావేశంబున. 6. ఘ.నా పాలి దైవంబైన. ఘ.నీపాలి దైవంబాయె. 7.ఖ.ఘ.పౌరుషంబెచ్చె. 8.ఖ.ఘ.చ.బాపమేలనిబుద్ధి.



[1]నీ కోరినట్లయ్యె [2]నీ తపంబీడేఱెఁ
గైకొని యేలు మీ కపిరాజ్యమెల్లన్.

వ. అని [3]సుగ్రీవునిందూఱి రామచంద్రుఁ [4]గనుంగొని యేమనుచున్నది.

త్రిపుట.

ఆలి చెఱఁగొని [5]పోయినట్టి దశాస్యుడుండగ నిర్నిమిత్తము
వాలి నేటికిఁ జంపితివి రఘువంశతిలకా!
[6]ఇట్టి సాహసకర్మ మెచటికినేఁగె భరతుఁడు సీమవెడలఁగఁ
గొట్టి రాజ్యము పుచ్చుకొన్నెడఁ గువలయేశా!
నాయ మేటికిఁదప్పితివి రఘునాథ జానకితోడనే చెఱఁ
బోయెనే నీ రాజనీతియు భూరిమతియున్.[7]
పుణ్యపాపములెఱుఁగ వెక్కడి భూవ[8] రుండవు నీవు తలఁపఁగ
గణ్యుఁడవె గుణహీనుఁడవు నీ ఘనతయెంత.
ఎన్ననెటువలెఁ బుట్టినాఁడవొ యినకులంబుననకట నినురా
జన్నదోషము వచ్చు హరిహరి [9]యనఁగ విన్నన్.

వ. అని పలుకు సమయంబున వాలి, మూర్ఛందెలిసె నప్పుడు తన సమీపంబున శోకబాష్పకలితనేత్రుండయి తలవంచు కొనియున్న సుగ్రీవునింజూచి యేమనుచున్నాఁడు.

1. గ.నీ కోర్కె సిద్ధించె. ఖ.ఘ.చ.లలో నీ చరణములేదు. 2.క.నీ తపంబీడేరె. 3.క.ఖ.ఘ. ఇవ్విధంబునందూలనాడి ఛ. ఇవ్విధంబున పలికి 4.ఖ.చ.ఛ. మొగంబు చూచి 5.ఘ.చనినయట్టి దశాస్యుడుండగ. జ.దశాస్యుఁజంపక. 6.జ.ఇట్టిసాహసకర్మివని నిన్నెలమి భరతుఁడు సీమవెడలగ గొట్టిరాజ్యము బుచ్చుకొనఁడా కువలయేశా. ఛ.ఇట్టి సాహసకర్ముఁడనుచును నెంచి భరతుఁడు 7. పిదప. ఖ.ఘ.చ. అని మఱిన్నేమనుచున్నది. త్రిపుట. 8.ఛ. విభుండవు. 9.(అన్నిటను) యనకయున్నన్, అని కలదు.

జంపె.

వగపేల సుగ్రీవ వైరమెల్లను దీఱె
జగమెఱుంగగ రామచంద్రుచే నిపుడు
రమ్ము సూర్యతనూజ రాజులను మదిలోన
నమ్మకుము వారి మన్నన లస్థిరములు
రామవిభుతోడ మునుపేమి చేసెదనంటి
వా మాట చెల్లించి యతనికృప [1]నొందు.
దినకరాత్మజ నాకు దేవేంద్రుఁడిచ్చె నీ
కనకమాలికఁదొల్లి కడు సంతసిల్లి.
ఇది గళంబునఁదాల్చి యెల్ల కపిరాజ్యంబు
పదిలుండవై యేలు బహువత్సరములు.
[2]అంగదుఁడు బాలకుండఱయఁడేమియు, నంత
రంగమున దయయుంచి రక్షింపుమితని.
మా నేరములఁదలచి మదిలోనగోపింప
కీ నిసువునీడేర్పు మితఁ[3]డె నీ సుతుఁడు.

వ. అని పలికి సుగ్రీవునకుఁ దనమెడనున్న కంఠమాలికనిచ్చి వెక్కసంబుగా శోకభరంబున వెక్కి వెక్కి యేడ్చుచుం దన మొగంబు చూచుచున్న యంగదునిజూచి వాలి యేమనుచున్నాఁడు.

1. గ.బడయు. ఘ.చ.ఛ. బొందు 2. (అ) అంగదుఁడు బాలకుండగు గాననీయంత 3. చ. ఇతఁడు.



జంపె.

ఓ తనయ! [1]శోకించుచుండ నీ కేమిటికిఁ
బ్రీతి సుగ్రీవుండు పినతండ్రిగాఁడే
నీ మీఁదఁ గడు ప్రేమ నిను జాల మన్నించు
నా మాఱుగాఁడె యీ నలినాప్తసుతుఁడు
ఏమఱక సుగ్రీవుఁడేమికార్యముఁ జెప్పఁ
దామసింపక చేసి తండ్రి [2]కృపఁబొందు
అన్న యిన్నాళ్లవలె [3]నాగడంబులుసేయ
కెన్న నెవ్వరికైన హితమాచరింపు[4]
ప్రతిలేని [5]కపిరాజ్యపట్టంబు నినుఁగట్టి
సుతుఁడ [6]నీ విభవంబు సూడ లేనైతి.

ద్విపద. అని కుమారుని దేర్చి యవనీశ మౌ[7]ళిఁ
గనుఁగొని పలికె నా కపిచక్రవర్తి
యేమహాత్మ! దయాపయోనిధి! రామ!
భూమీతలేశ! నా పుణ్యమెట్టిదియో
నీ చేత మృతిఁబొంద నేఁడు [8]నాకబ్బె
నాచారపరులకు నందగారాని

1.ఘ.చ.శోకింపకుడుగు. ఛ.శోకింపుజోలి 2.జ.ఝ.శుభమొందు 3.ఖ. ఘ. చ.ఛ. జ. ఝ. నాగాత్యములులేక 4 క. ఖ. ఘ. ఝ. హితము గావించు. 5.జ.ఝ. యువ. 6. చ. ఛ. సుతుఁడ, యా విభవంబు 7. గ.మౌని 8.గ.తుర్యాశ్ర, మాచారపరులకు ఝ. ఋష్యాశ్ర, మాచార.

[1]వైకుంఠమెదురుగా వచ్చెనిచ్చటికి
గైకొంటి నా పాతకములెల్లఁ బాసె
నేను ధన్యుఁడనైతి [2]నిహపరంబులకు
భానువంశాధీశ! భవనాశరామ!!
ప్రాణముల్ నిర్వహింపవు మేన నింక
బాణంబు తీయవే పార్థివోత్తంస!
నావుడు రామభూనాథుఁడు చేరఁ
[3]గావచ్చి నిజభుజాగర్వంబు మెఱసి
కపికులాధీశు వక్షము [4]గాఁడియున్న
విపుల[5]సాయకముద్దవిడి పెల్లగించె
నప్పుడు రఘురాము నాత్మలో నిల్పి
యొప్పుగా నింద్రజుఁడూర్ధ్వలోకమున
కరిగె నావేళఁ దారాదికామినులు
గురుతరధ్వనులతో గుంపుగానేడ్వ
నంగదుఁ డధిక శోకాంధకారమున
[6]బ్రుంగుఁడై నేలపైఁ బొరలంగఁజొచ్చె.

వ. అప్పు డయ్యంగదుని శో[7]కంబు భరింపలేక సుగ్రీవాది వానరులు మహారోదనంబు చేసి రక్కోలాహలంబు మందర మథితమహార్ణవంబు ఘోషంబు ననుకరించె [8]తదనంతరంబ.

1. జ. ఝ వైకుంఠపదము నిర్వక్రంబుగాగ. 2 క.ఖ. ఇహపరంబులను ఘ.చ.లందీచరణములేదు. 3 క. ఖ. గావచ్చి నిజభుజాగర్వదుర్వార, త్రైలోక్య రక్షణధర్మప్రశస్తి, నెలమి బెంపగునట్టి నిజహస్తముననను కపికులాధీశు. 4. గ.నాటి. 5. ఘ సాయకముబల్విడి, ఛ. కేల్పడి 6. అ. గ్రుంగుచు నేలపైఁ ద్రుళ్లంగజొచ్చె. 7.ఘ. చ. శోకంబునకు ధరింపలేక. 8 ఖ. నప్పుడెటువలె నుండెను.



క. తారాదిసతుల శోకము
వారించి కుమారుఁదేర్చి వాలికిఁ [1]బరలో
[2]కారోహణాది సత్క్రియ
[3]లా రవితనయుండు రాము [4]నానతిఁజేసెన్.

వ. అంత నా రామచంద్రుండు కపివీరులం బిలిపించి సుగ్రీవునిఁ దోడ్కొని పోయి కిష్కింధలో రాజ్యపట్టంబు గట్టం, దంగదు యువరాజ్యపట్టంబు గట్టుండని యానతిచ్చి పంపిన కపివరులు రవిసుతుని పురంబునకు దోడ్కొనిపోయిరప్పుడు పురజనులేమనుచున్నారు.

జంపె.

కటకటా! యేల నిష్కారణము జంపె నీ
కుటిలునకుఁగా వాలిఁ గువలయేశ్వరుఁడు
చెవినిల్లుగట్టుకొని చెప్పి చంపించె నీ
రవి[5]సుతుండే ద్రోహి రాముఁడే మెఱుఁగు
ఎవ్వరును జంపింప రీ పాపకర్ముఁడే
క్రొవ్వి చచ్చెను తార, [6]కొడుకు వద్దనఁగన్?
దశరథాత్మజుతోడ తగునె వైరము హస్తి
మశకాంతరము వెఱ్ఱిమర్కటముగాక.
మన కేమిటికి వాలి యినతనూజుఁడు మేలు
జనులపాలిఁటవాఁడు శాంతవర్తనుఁడు.

1. ఝ. వాలికినంతం, గూరిమిఁ బరలోకక్రియ 2. ఘ.చ. కారోహణ కారణక్రియ ఛ. కారోహణవారిక్రియ 3. జ.తారాతనయుండు 4. గ.ఝ. ననుమతి 5 ఘ. తనయుఁడె 6. క.బ.ఘ. తారగోడు గుడువంగన్.

వ. అని పలుకు సమయంబున సకలవానరులు కిష్కింధలో బట్టంబుగట్టిరట యెటువలెను.

[1]అర్ధచంద్రికలు.

స్వర్ణకుంభములందు గంగాజలము దెచ్చి
అంబుజాప్త తనూజు నభిషేకంబుసేసి
ఫాలదేశమునందు బంగరుపటము గట్టి
యునిచిరర్కతనూజు సింహాసనమునందు.

వ. తదనంతరంబ యంగదునకు యువరాజ్యపట్టంబు[2] గట్టిరప్పుడు [3]పుణ్యాంగనలు ధవళంబులు పాడిరఁట యెటువలెను.

ధవళములు.

శ్రీరాముఁడు గుణధాముఁడు వారిజదళలోచనుఁడు
శూరత రావణు[4] గూలిచి నారీమణిఁ దేవలయున్.[5]
శోభానామే.
రాముని కృప కపిరాజ్యము క్షేమంబునఁ బాలించి
శ్రీమంతుఁడు సుగ్రీవుఁడు భూమండలి పొగడొందున్. ॥శో॥
సంగర విజయముతో నుప్పొంగెడు సుగ్రీవునకు
సంగతిగా యువరాజై యంగదుఁడిలఁ [6]బెంపొందున్. ॥శో॥

1. గ. త్రిభంగులు చ. అనువులు ఛ. వత్సరేకులు 2.ఘ. గట్టిరా సమయంబున సతులు ఆరతులొసంగి ధవళంబులు 3. గ. పురకాంతలు 4. గ. గెలిచియు 5. ఖ.యం దీచరణముమాత్రమే కలదు. 6. ఘ. ఛ. పొగడొందున్.



వ. అప్పుడు సుగ్రీవుండుఁ సకలవానరసమేతంబుగాఁ గానుకలు గొంచు రామచంద్రుని సేవింపవచ్చు [1]నప్పుడగ్గిరిప్రాంతంబున నున్న చెంచెతలు ఏలలు పాడిరట యెటువలెను.

ఏలలు.

భానువంశమునఁ బుట్టి
దానవ కామినిఁ గొట్టి
పూని మఖము నిర్వహింపవా, ఓ రామచంద్ర.
మౌనివరులు సన్నుతింపంగాన్
రాతినాతిఁజేసి పురా
రాతి చేతి విల్లు విఱిచి
భూతలేంద్రులెల్ల [2]మెచ్చఁగా, ఓ రామచంద్ర.
సీతను వివాహమాడవా
పరశురాము భంగపఱిచి
భరతునకు రాజ్యమిచ్చి
[3]గురుఁడు పనుపనడవికేఁగవా, ఓ రామచంద్ర.
సురలు భూసురులు మెచ్చఁగా
పాపజాతి సుప్పనాతిఁ
గోపగించి ముక్కు [4]చెక్కి
యేపునను ఖరుని ద్రుంచవా, ఓ రామచంద్ర.
చూపు [5]నిల్పి మృగము నేయవా.

1. నప్పుడు నగరప్రాంత్యంబున 2. ఖ. పొగడఁగా. ఘ. చూడ 3. గ. ఘ. గురుని పనుపున 4. జ. ఝ. గోసి. 5. ఛ. దప్పి.

దేవుఁడని తెలియలేక
[1]కావరించి వాలి సచ్చె
దేవ! నీతో నిగ్రహించిన
రావణునికి నిదే పాటు[2]రా. ఓ రామచంద్ర.

వ. [3]అంత సుగ్రీవుండు రామచంద్రునిఁజేరవచ్చి [4]కానుకలొసంగి సాష్టాంగదండప్రణామంబు చేసి యేమని వినుతించుచున్నాఁడు.

[5]సీ దండంబు శార్ఙ్గకోదండమండిత హస్త
దండంబు వైకుంఠధామ నిత్య
దండంబు కుండలీంద్ర సుమౌక్తిక చ్ఛత్ర
దండంబు దుర్జనఖండదేవ
దండంబు వారాశి దర్పసాహసజైత్ర
దండంబు దశరథతనయ వీర
దండంబు మౌనీంద్రతతి నిత్యపోషక
దండంబు యిందిరాధామవక్ష[6]

గీ. దండ మినవంశజలనిధి తారకేశ
దండమఘహార యాతత ధవళకీర్తి
దండమౌనీకు లోకేశధవళనయన
దండమని కేలుమొగిచె నా తపనసుతుఁడు

1. కావరమున 2. క. పాటుగా. 3. క. ఖ. ఘ. అయ్యవసరంబున. ఛ. అనుచున్న సమయంబున. 4. ఘ. కానుకలు సమర్పించి. 5. ఖ. ఘ. ఈ పద్యము లేదు. 6. గ. వత్స.



[1]జంపె.

[2]అరిభయంకరరామ అమితగుణసంసీమ!
కరుణాభిరామ శ్రీ కాకుత్స్థరామ!!
రవికులాంబుధిసోమ రాజకులసుత్రామ!
రవికోటిసమధామ రామాభిరామా!!

వ. అని సన్నుతించి రాఘవేశ్వరా! మీరిచ్చోట నుండ నేమిటికిఁ గిష్కింధకు వేంచేయుండని పలికిన [3]రాఘవేంద్రుండు సుగ్రీవునితో నేమనుచున్నాఁడు.

ద్విపద. వనజా ప్తనందన వనవాసమునకుఁ
జనుదెంచి మునివృత్తిఁ జరియించుచుండి[4]

1. ఖ. రచ్చతాళం 2. రేకులు జ. ఝ
రమణీయ లోకాభిరామా, రామా
రామ రవికులజలధిసోమా
విమల పూజితనామ రామా
సమరమున రౌద్రాభిరామా
శ్యామసుందరకీర్తిదామా రామ
శరణయ్య లోకాభిరామా.
3 ఘ. రఘుపతి 4. ఛ. మేము.

పట్టణంబులకు భూపతుల చందమున
[1]నెట్టు రావచ్చు నీవెఱుఁగవే నీతి
వానకాలము వచ్చె వైరులమీఁదఁ
[2]బూని కయ్యముసేయఁ బోఁగూడ దిపుడు
మా తమ్ముఁడును మేము మాల్యవంతమునఁ
బ్రీతినుండెదము సుగ్రీవ [3]నీ వేఁగి
యీ నాల్గునెలలును నెలమిఁ గిష్కింధ
లో నుండి వర్షంబు[4]లో బడునపుడు
సనుదెమ్ము వానర[5] సైన్యంబుతోడ
[6]నని, భానుసుతుఁబంపి యనుజుండుఁదాను

1. క. ఖ. గ. ఘ. క. జ. ఝ. నెట్టుగారావచ్చు నెఱుఁగవా నీతి. 2.క. పూనికయ్యమునకుఁ బోవంగరాదు. ఘ. ఛ. పూనికమీరంగఁ బోవరా దగదు. జ. పూనికమీరంగ ఁబోవంగరాదు. ఖ. ఝ. పూనిక మీరంగ బోవరా దింక. 3.ఖ. వినుమోయి 4. ఘ. చ. లోఁబడినపుడె. 5. క. ఝ.సహితంబుగాగ

6 జ. ననవుడు సుగ్రీవుఁ డతిభ క్తితోడ
మనుజేశుపాదపద్మములకు మ్రొక్కి
యెనయఁ గిష్కింధకు నేతెంచి యంతఁ, (క. ఖ.) ప్రేమ.
దారాసమేతుఁడై తరుణులు గొలువ
సారంబుగా వేడ్క సలుపుచునుండె.



మనుజేశ్వరుఁడుపోయె మాల్యవంతమున
[1]కినతనూజుండు కిష్కింధ కేతెంచి
[2]తారాసమేతుఁడై తరుణీకృతోప
చారుఁడై వేడ్కలు సలుపుచు నుండె.
[3]

1. ఘ. కినజుఁడు కిష్కింధ కేతెంచి పిదప. ఛ. కేతెంచిప్రీతి.
2. ఝ. తారాసమేతుఁడై తనరినిత్యోప
చారంబులను వేడ్క సలుపుచునుండె.
ఘ. చారంబు వేడ్కతో సలుపుచునుండె.

3. క. మంగళం. త్రిభంగులు.
ఇందిరావరునకు నిభభయహరునకు
కందర్పగురునకు కల్యాణం
సుందరబాహునకు సురుచిరదేహునకు
కందర్పగురునకు కల్యాణం
దినకరకులునకు దీనమందారునకు
ఘననిభగాత్రునకు కల్యాణం.

ద్విపద. అని సమస్తాసురారాతికదంబ
వినమిత నిజభుజా విక్రముపేర
సురుచిర ప్రార్థనా సుభగంభవిష్ణు
వరహావతార శ్రీ వాసునిపేర
నాతతార్చన లాలనాతిశయాళు
భీతరక్షణుపేర స్పృహయాళుపేర
నిగమగోచరుపేర నిఖిలలోకేశుఁ
డగు కందుకూరి జనార్దనుపేర
నంకితంబుగఁ గాళికాంబాప్రసాద
సంకలిత కవిత్వ చాతుర్యధుర్య
తావర్య (ద్య) పెదలింగ నార్యతనూజ
కోవిద స్తవనీయగుణ రుద్రధీర
విరచిత సుగ్రీవవిజయాభిధాన
కరుణభాసుర యక్షగానప్రబంధ
మా చక్రవాళశైలావనియందు
నా చంద్రతారార్కమై యొప్పుఁగాత.



క., ఖ., గ., ఘ., చ., ఛ. — ఇవి మదరాసు ప్రాచ్యలిఖితపుస్తకభాండాగారములోని ప్రతులు.

జ., ఝ. — ఇవి ఆంధ్రసాహిత్యపరిషత్ప్రతులు.

ఘ. సాధుపాఠములుగలది.

ఛ. తప్పుల తడక.